## ధరణితోనే రైతులకు మేలు..

కాజీపేట : ప్రభుత్వం ధరణిని తీసుకురావడంతో రైతులకు చాలా మేలు జరిగింది. కాంగ్రెస్ పాలనలో పట్టా పాస్ బుక్కులు వచ్చేందుకు నానా తిప్పలు పడాల్సి వచ్చేది. సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన ధరణితో పట్టా పాస్ బుక్కులు చేతికి రావడం వల్ల భూమిపై పూర్తి హక్కులను కలిగి ఉన్నాం. వాటితో లోన్లు, వ్యవసాయ సబ్సిడీలు అందుతున్నాయి. అలాగే, ఎలాంటి ఇబ్బందులు లేకుండా తహసీల్దార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పించారు. పైరవీలకు తావులేకుండా, నయా పైసా లంచం ఇవ్వకుండానే పని పూర్తవుతుంది. కాంగ్రెస్ ధరణిని తీసేస్తానని మాట్లాడడం తగదు. రైతులను ఆదుకున్న కేసీఆర్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలి.



**- కాయిత పరుశరాములు, రైతు, సోమిడి**

## బీఆర్ఎస్‌కే రైతులందరి మద్దతు



హనుమకొండ : తెలంగాణలో 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చే బీఆర్ఎస్‌కే మా మద్దతు ఉంటుంది. సమైక్య పాలనలో రైతులమంతా గోసలు పడ్డాం. రాత్రి పూట కరెంటుతో చాలా మంది చనిపోగా, వాళ్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ట్రాన్స్‌ఫార్మర్ల కోసం సబ్ స్టేషన్ల ముందు ధర్నాలు చేశాం. ఇప్పుడున్న ప్రభుత్వం 24 గంటలు నాణ్యమైన కరెంటు ఇవ్వడంతో ఇష్టమైనప్పుడు మోటర్లు పెట్టుకుంటున్నాం. నీరు పుష్కలంగా ఉండడంతో పంట బాగా పండుతోంది. కాంగ్రెస్ మూడు గంటల కరెంటు ఇస్తాననడం విడ్డూరంగా ఉంది. వారికి వ్యవసాయం గురించి తెలుసో లేదో తెల్వదు. బీఆర్ఎస్ వెంటే మేము ఉంటాం.. కారు గుర్తుకే ఓటేస్తాం.

**- ఎండ్ల సుధాకర్ రైతు, హసన్‌పర్తి**



# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- రేపే ఓటింగ్ ప్రక్రియ
- జిల్లా ఓటర్లు 5,08,124
- ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ, నవంబర్ 28 : అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఎన్నికల ఏర్పాట్లపై సీపీ అంబర్ కిశోర్ ఝాతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో 508124 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 56,752 ఎపిక్ కార్డులు అందజేసినట్లు చెప్పారు. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ఉంటుదన్నారు. ఓటర్లు ఓటరు స్లిప్‌తో పాటు ఏదైనా ఒక గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలన్నారు. ఇప్పటివరకు రెండు నియోజకవర్గాల్లో 92. 35 శాతం స్లిప్పులు పంపిణీ చేసినట్లు తెలిపారు. హనుమకొండ జిల్లాలో 484 పోలింగ్ కేంద్రాలు ఉండగా 68 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరకాల నియోజకవర్గంలో 68 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు నియోజకవర్గాల్లో 96.64 శాతం హోం ఓటింగ్ నమోదైనట్లు తెలిపారు. బుధవారం వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయవచ్చన్నారు. అదేవిధంగా కౌంటింగ్‌కు కూడా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచార సమయం ముగిసినట్లు కలెక్టర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.కాగా, ఎన్నికల పరిశీలకులు డాక్టర్ హెచ్ఎన్ గోపాలకృష్ణ అదనపు కలెక్టర్ మహేందర్ జీతో కలిసి పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ల మూడోదశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే, కలెక్టరేట్‌లో సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్ న్యూఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆయనకు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా పాల్గొన్నారు. కాగా, హనుమకొండ ఆర్‌డీవో కార్యాలయంలోని ఫెసలి టేషన్ సెంటర్‌లో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, చిత్రంలో సీపీ అంబర్‌కిశోర్ ఝా



మాట్లాడుతున్న వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్

## 'దాస్యం'కు బీసీ సంక్షేమ సంఘం మద్దతు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : ఎన్నికల్లో దాస్యం వినయ్ భాస్కర్‌కు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ పశ్చిమలో రెడ్డి వర్సెస్ బీసీల మధ్య పోటీ నడుస్తుందన్నారు. బీసీల ఓట్లు బీసీలకే వేసుకొంటే వినయ్‌భాస్కర్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, బీసీ విద్యావంతులు వేదిక జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజుగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు జనగాం శ్రీనివాస్, కాసగాని అశోక్, తంగళ్లపల్లి రమేశ్, ఏరుకొండ పవన్, కొల్లూరి శ్రీనివాస్, సురేశ్, కరుణశ్రీ పాల్గొన్నారు.

## వినయ్‌భాస్కర్‌కు కారు బొమ్మ అందజేత

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉద్యమకారుడు రుద్రోజు సంపత్ కోరారు. ఈ మేరకు 8వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన వినయ్‌భాస్కర్‌కు సంపత్ కారు బొమ్మ తయారు చేసి, అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి నలుబోలు సతీశ్, టీఆర్ఎస్వీ అధ్యక్షుడు నలుబోలు కార్తిక్, శ్రీధర్ పాల్గొన్నారు.



వినయ్‌భాస్కర్‌కు కారు బొమ్మను అందజేస్తున్న రుద్రోజు సంపత్



ఇంటింటా ప్రచారం చేస్తున్న పద్మశాలి నాయకులు

## దాస్యం కోసం పద్మశాలీల ఇంటింటా ప్రచారం

న్యూశాయంపేట, నవంబర్ 28 : పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్‌ను గెలిపించాలని కోరుతూ గ్రేటర్ 31వ డివిజన్ న్యూశాయంపేటలో పద్మశాలి సంఘం నాయకులు మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు గుండు సదానందం, జానకిరాములు, కోడం సంపత్, గుజ్జేటి రాము, కందకట్ల సాంబమూర్తి, మెరుగు రాజు, రమేష్, శ్రీరాములు, సర్వేశ్వర్, గుండు కన్నయ్య, గోనె శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : ఓటుహక్కు ప్రజల చేతిలో వజ్రాయుధమని, దాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య అన్నారు. లష్కర్‌బజార్‌లోని ప్రాక్టిసింగ్ హైస్కూల్‌లో 'అమ్మానాన్నలు ఇవ్వండి హామీ' అనే కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓరుగల్లు వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షుడు కజాంపురం దామోదర్, అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, ఉపాధ్యక్షుడు నర్సయ్య, కొంగారపు రాజేందర్, కొండేటి మల్లారెడ్డి, పిట్టల సాంబయ్య, వర్ధిల్లు మలహల్రావు, కానుగుల రాజమౌళి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పశ్చిమ అభ్యర్థి దాస్యం గెలుపు ఖాయం

- కార్పొరేటర్ సంకు నర్సింగరావు
- సీఎం ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

కాజీపేట, నవంబర్ 28: పశ్చిమ బీఆర్ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని 47వ కార్పొరేటర్ సంకు నర్సింగరావు అన్నారు. నగరంలోని కేఎంసీ మైదానంలో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజా ఆశీర్వాద సభకు కాజీపేటలోని 47, 62, 61 డివిజన్ల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ వాహనాలకు ఆయనతో పాటు సీనియర్ నాయకులు పాలడుగుల శివకుమార్, మర్యాల కృష్ణ, రమేశ్, సాంబయ్య జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దువ్వ కనకరాజు, కోటి లింగం, గబ్బెట శ్రీనివాస్, రామస్వామి, తేలు సారంగపాణి, బస్వ యాదగిరి, పెద్దికాసు నాగరాజు, కమ్మరి రాజ్‌కుమార్, క్రిస్టోఫర్, కొంతం మల్లేశ్, కొత్తరవి, మైలారం శంకర్, పసునూరి మనోహర్, ఇన్‌చార్జి దశరథం, పాము రాజేశ్, భిక్షపతి, పోతుల సాంబయ్య, రామ్, యాదగిరి, కాంపెల్లి లక్ష్మణ్, గబ్బెట సిద్ధు, శరత్, అనిత, ఎనగందుల మాలతి, రేణుక, నాయిని విజయ, కొండేటి మంజుల, విజయ్, రాంచందర్, హేమంత్, రాజు పాల్గొన్నారు.



కాజీపేట : సోమిడిలో సభకు వెళుతున్న వాహనానికి జెండా ఊపుతున్న డివిజన్ అధ్యక్షుడు పాలడుగుల శివకుమార్

**సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు**

గిర్మాజీపేట : కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు 29వ డివిజన్ నుంచి భారీగా బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచర్ల రాము, సదాంత్, గట్టు చందుగౌడ్, రుద్ర శ్రీను, ఎండీ షఫీ, కొప్పుల సతీశ్, తాళ్ళపెల్లి రమేశ్ గౌడ్, నక్క జ్యోతి, ఎండీ తహసీనా, గుడిబోయిన శ్రీనివాస్, అలవాల జైరాజ్, వంగూరి వేంకటేశ్వర్లు, మహ్మద్ జలీల్‌పాషా, గౌస్‌పాషా, ఫర్దీన్, సింగారపు వంశీ, రాచర్ల లక్ష్మణ్, మహమ్మద్ జావీద్, ఈటల రాధిక, గొట్టె హేమలత, శ్రీలత, అర్చన, రోజా, రాణి, పూజారి సారంగపాణి, తాళ్లపల్లి శంకర్, మైదం కరుణాకర్ పాల్గొన్నారు.

**5వ డివిజన్ నుంచి..**

హనుమకొండ చౌరస్తా : సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు 5వ డివిజన్ నుంచి ప్రజలు భారీగా తరలివెళ్లారు. మాజీ కార్పొరేటర్ తాటిశెట్టి విద్యాసాగర్ ఆధ్వర్యంలో 1200 మంది సభకు వెళ్లారు. డివిజన్ అధ్యక్షుడు బొల్లపెల్లి చందర్, నలుబోలు రాజా, కానుగంటి అరవింద్, అనిశెట్టి జీవన్, మల్లయ్య, మీనయ్య, లలిత పాల్గొన్నారు.



గిర్మాజీపేట: 29వ డివిజన్ నుంచి రాచర్ల రాము ఆధ్వర్యంలో సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



మాట్లాడుతున్న కేయూ వీసీ ప్రొఫెసర్ రమేశ్

## విద్యతోనే వ్యవస్థ నిర్మాణం

### జ్యోతిబా పూలే వర్ధంతిలో కేయూ వీసీ రమేశ్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 28 : విద్యతోనే వ్యవస్థ నిర్మితమవుతుదని కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ అన్నారు. కేయూ బీసీ సెల్ ఆధ్వర్యంలో ఆకుతోట శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం జ్యోతిబా పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వీసీ మాట్లాడుతూ మహనీయుల సంస్కరణలు, దాని ద్వారా వచ్చిన మార్పుల ఆచరణ తగ్గిందన్నారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ యూనివర్సిటీని కాపాడుకుందామన్నారు. అంతకుముందు దూరవిద్య ప్రాంగణంలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావుతో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**వరంగల్ నిట్‌లో..**

వరంగల్ నిట్‌లో ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నిట్ అడ్మినిస్ట్రేషన్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దిలీప్ కుమార్, ఆకుల కుమార్, పరాంకుశం దయాకర్, బొట్టు శ్రీను, సాంబయ్య, శ్రీనివాస్, సురేశ్, జహీర్, ఉద్యోగులు పాల్గొన్నారు.